# ఎండలపై ప్రజలను అప్రమత్తం చేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

- కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్
- అధికారులతో సమావేశం

నిర్మల్ టౌన్, మార్చి 20 : ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని, వారి కోసం ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం అధికారులతో వేసవి ఎద్దడి, ఎండ దెబ్బ నివారణ, ప్రజల ఆరోగ్యంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్, మే నెలల్లో ఎండలు పెరగడం వల్ల తాగునీటి కోసం ఇబ్బందులు కలుగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ఎండదెబ్బ నివారణపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతిరోజు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ దవాఖానల్లో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కిశోర్‌కుమార్, ఫైజాన్ అహ్మద్, ఆర్డీవోలు రత్నకల్యాణి, కోమల్‌రెడ్డి, అధికారులు విజయలక్ష్మి, ధన్‌రాజ్, గోవింద్, సందీప్ తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

- అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్
- కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సమావేశం

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్

నిర్మల్ టౌన్, మార్చి 20 : యాసంగికి సంబంధించిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో బుధవారం సంబంధిత అధికారులతో వరిధాన్యం కొనుగోలుపై సమావేశం నిర్వహించారు. యాసంగిలో మొత్తం 1.30 లక్షల ఎకరాల్లో వరి సాగు అయినట్లు, అందుకు 203 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. గోనె సంచులు సిద్ధంగా ఉంచాలని, కొనుగోలు చేసి ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలన్నారు. అనంతరం ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అధికారులు నందిని, శ్రీకళ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ టౌన్, మార్చి 20 : జిల్లాలో హరిత హారం కింద నాటిన మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో నిత్యం పారుశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేపట్టాలని ఆదేశించారు. పని చేయని బోర్లు, చేతి పంపులను గుర్తించి మరమ్మతులు చేయించాలని సూచించారు. ఉపాధి పనులు జరిగే ప్రదేశాల్లో కూలీలకు తాగునీరు, నీడ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. నర్సరీలోల ఉన్న మొక్కలు ఎండిపోకుండా గ్రీన్‌నెటుల ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు ప్రతి రోజూ గ్రామాలను సందర్శించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవరించవద్దని హెచ్చరించారు. ఈ సమీక్షలో అధికారులు విజయలక్ష్మి, గోవింద్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం మొక్కలు.. సంరక్షణకు చర్యలు..

- కుంటాల మండలంలోని 15 జీపీల్లో నర్సరీలు
- వేసవి దృష్ట్యా ప్రత్యేక చర్యలు
- పెరుగుతున్న పూలు, పండ్ల రకాలతో పాటు వివిధ రకాల మొక్కలు
- లక్ష్యం 1.95 లక్షలు..

అందకూర్ నర్సరీని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ (ఫైల్)

సూర్యపూర్‌లోని నర్సరీపై ఏర్పాటు చేసిన గ్రీన్ నెట్లు

కుంటాల, మార్చి 19 : పల్లెల్లో పచ్చదనం పెంపొందించేందుకు కేసీఆర్ ప్రభుత్వం హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందుకు నర్సరీల్లో వివిధ రకాల మొక్కలు పెంచి, అందిస్తున్నది. విడుతల వారీగా, ఏడాదికేడాది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. కాగా, నర్సరీల్లో రకరకాల మొక్కలు పెంచుతున్నది. వాటి సంరక్షణకు చర్యలు చేపడుతున్నది. అధికారులు బాధ్యతాయుతంగా పెంచుతున్నారు. కుంటాల మండలంలోని 15 పంచాయతీల పరిధిలో నర్సరీలు ఏర్పాటు చేశారు. అందులో వివిధ రకాల మొక్కలు పెంచుతున్నారు. నర్సరీల్లో మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగా వేసవి దృష్ట్యా రక్షణ కోసం గ్రీన్‌నెట్స్ వేయిస్తున్నారు. చలువ పందిళ్ల కోసం ఒక్కో నర్సరీకి రూ.3 వేలు కేటాయించారు. ప్రతీ నర్సరీలో జీవామృతం తయారు చేస్తున్నారు. సేంద్రియ ఎరువులను వినియోగిస్తున్నారు. నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో నీళ్లను పట్టిస్తున్నారు.

**హరిత మండలం దిశగా..**

వర్షాలు సమృద్ధిగా కురవాలని, వాతావరణ సమతుల్యత కాపాడేందుకు పల్లెలు పచ్చదనంతో ఉండాలన్న లక్ష్యంతో హరితహారానికి శ్రీకారం చుట్టారు. కుంటాల మండలంలో ఏర్పాటు చేసిన 15 నర్సరీల్లో లక్షా 95 వేల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇందులో భాగంగా పండ్లు, పూల రకాలతో పాటు నీడనిచ్చే తదితర మొక్కలను పెంచుతున్నారు. జామ, దానిమ్మ, సీతాఫలం, అల్లనేరేడు, నేరేడు, వెలగ, చెర్రీ, ఉసిరి, గులాబీ, మందారం, ముద్దమందారం, చక్రం, నందివర్ధన, గన్నేరు, మల్లె, కాగితం పూలు, వేప, టేకు, కానుగ, నీలగిరి, రావి, సరుగుడు, బేల్‌పత్రి, గోరింటాకు, కరివేప, మునగ, తదితర అన్ని రకాల మొక్కలను పెంచుతునానరు.

**❖ నర్సరీలను సంరక్షిస్తున్నాం..**

ప్రతీ నర్సరీలో అనేక రకాల మొక్కలు పెంచుతున్నాం. నర్సరీలో మొక్కలు పెంచేందుకు చర్యలు చేపట్టాం. వేసవి దృష్ట్యా ఎండిపోకుండా గ్రీన్‌నెట్స్ ఏర్పాటు చేయించాం. ఉదయం నుంచి సాయంత్రం వరకు కూలీలు మొక్కల సంరక్షణపై శ్రద్ధ చూపుతున్నారు. ఈ సారి రకరకాల పూలు, పండ్లు, ఔషధ గుణాల మొక్కలను నాటాం. రాబోయే హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నాం.

**- గట్టుపల్లి నవీన్, ఉపాధిహమీ ఏపీవో, కుంటాల**


స్ట్రష్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాంలో ట్రిపుల్ఐటీ బాసర ఆధ్యాపకులు

## స్ట్రష్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాంలో ఆర్జీయూకేటీ ఆధ్యాపకులు

బాసర, మార్చి 20 : హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న స్ట్రష్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాంలో ఆర్జీయూకేటీ ఆధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ వెంకటరమణ మాట్లాడారు. స్ట్రష్ మెనేజ్‌మెంట్ ప్రోగ్రాంలో భాగస్వామ్యం కల్పించిన డైరెక్టర్, ఐఏఎస్ జనరల్ డా శశాంక్ గోయల్, కోర్స్ కో-ఆర్డినేటర్ డా కందుకూరి ఉషారాణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ రంజిత్ కుమార్, ఆధ్యాపకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## బ్యాక్‌లాగ్ ఖాళీల కోసం దరఖాస్తు చేసుకోవాలి

సారంగాపూర్, మార్చి 20 : మండలంలోని జామ్ బాలికల గురుకుల విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను బ్యాక్‌లాగ్ సీట్ల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రమ కళ్యాణి తెలిపారు. తొమ్మిదో తరగతిలో రెగ్యులర్ ప్రవేశం కోసం రెండు సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయని, ఈ నెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష వచ్చే నెల ఏప్రిల్ 21వ తేదీన ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందని తెలిపారు.

**లెఫ్ట్ పోచంపాడ్ గురుకులంలో..**

సోన్, మార్చి 20 : మండలంలోని లెఫ్ట్ పోచంపాడ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల(బాలికల)లో 6 నుంచి 9వ తరగతి వరకు బ్యాక్‌లాగ్ సీట్లకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం సరస్వతి తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను అర్హులైన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఒకరికి జైలు శిక్ష

ఖానాపూర్, మార్చి 20 : భార్యను వరకట్న వేదింపులకు గురిచేసిన కేసులో జగిత్యాల జిల్లా మొగిలిపేటకు చెందిన పిట్ల సాయిరాం(37)కు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ ఖానాపూర్ కోర్టు జడ్జి జితిన్ కుమార్ తీర్పునిచ్చినట్లు కోర్టు సమన్వయ అధికారి సక్రియా, ఎస్ఐ లింబాద్రి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. పాత తర్లపాడు గ్రామానికి చెంది పిట్ల రజిత(35), సాయిరాం(37)కు 2013లో వివాహం జరిగింది. పెద్దల నిర్ణయం ప్రకారం గృహ పరికరాలతో పాటు తులం బంగారం, రూ.లక్ష కట్నంగా ఇచ్చారు. ఏడాదిపాటు సవ్యంగా సాగిన కాపురం.. భర్త తీరుతో గొడవలకు దారి తీసింది. సరైన కట్నం ఇవ్వలేదని, మరో రూ.2లక్షల ఆదనపు కట్నం కావాలని రజితను సాయిరాం వేదింపులకు గురిచేశాడు. దీంతో 2017లో రజిత ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నివేదికను కోర్టులో దాఖలు చేశారు. ఏపీపీవో రామకృష్ణ 9 మంది సాక్షులను ప్రవేశ పెట్టగా, సాక్ష్యం రుజువైంది.

## క్రికెట్ టోర్నీ విజేత బామ్ని జట్టు


ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

కుంటాల, మార్చి 20 : పెంచికల్‌పాడ్‌లో నిర్వహించిన క్రికెట్ టోర్నీలో నర్సాపూర్ మండలంలోని బామ్ని జట్టు విజేతగా నిలిచింది. బుధవారం ఫైనల్ మ్యాచ్‌లో పెంచికల్‌పాడ్ జట్టుతో తలపడగా, విజయం సాధించింది. ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ విజేత జట్టుకు ట్రోఫీ, రూ.25వేల బహుమతి అందజేశారు. రెండోస్థానంలో నిలిచి పెంచికల్‌పాడ్ జట్టుకు రూ.12,500 అందజేశారు. తాజా మాజీ సర్పంచ్ భోజబాయి, సోలంకి భీంరావ్, పండిత్ రావు, గణేశ్ పటేల్, దండ్యారి రాజేశ్వర్, టోర్నీ నిర్వాహకులు సంతోష్, లింగురాం, ఇంద్రకాంత్, యోగేశ్, శ్యాంరావు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రులు

ఖానాపూర్, మార్చి 20 : పట్టణంలోని విద్యానగర్ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన అనుపలక్ష్మి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. కాగా, లక్షణ చాంద మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల 1993-94 బ్యాచ్ పదో తరగతి మిత్రులు బుధవారం ఆమెను పరామర్శించారు. రూ.65వేల సాయం అందించారు. మెరుగైన చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, మెరుగు శ్రీనివాస్, జోగు శ్రీను, ప్రభాకర్, రాజారెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలు

భైంసా, మార్చి, 20: పట్టణంలోని చైతన్య పాఠశాలలో పండుగలు, భారతీయ సంస్కృతిపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి కుమార్, పుండలిక్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ విగ్రహ ప్రతిష్ఠాపన

జడ్పీటీసీని సన్మానం చేస్తున్న గ్రామస్తులు

సారంగాపూర్, మార్చి 20 : తాండ్రజ్రీ గ్రామంలో బుధవారం భక్తమార్కండేయ విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. ఉదయం యాగ ఆచార్యులు జోషి ప్రకాశ్ శర్మ, గోసామ్ అభిషేక్ శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గర్తన్యాసం, భీజన్యాసం, బలిధానం, పూర్ణాహుతి, మహాదాశీర్వచనం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు ప్రై సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నధానం నిర్వహించారు. జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి స్వామిని దర్శించుకున్నారు. గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. నాయకులు దశరథ రాజేశ్వర్, మాజీ సర్పంచ్ ఉమ, పద్మశాలీ సంఘం నాయకులు పద్మనాభం, దయానంద్, గోవర్ధన్, భూమేశ్, సురేందర్ పాల్గొన్నారు.

## హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదాం

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి

నిర్మల్ టౌన్, మార్చి 20 : మహిళల హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదామని ఐద్వ జిల్లా అధ్యక్షురాలు అన్నారు. నిర్మల్ పట్టణంలోని భగత్ సింగ్ భవనంలో బుధవారం ఐద్వ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. దేశంలో మహిళల రాజ్యాంగపరమైన హక్కులను కాపాడేందుకు ఐద్వ సంఘం అనేక పోరాటాలు చేసిందన్నారు. దేశంలో మహిళలపై దాడులు, హింస పెరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అందుకే ప్రతి మహిళా చదువుకొని వారి హకుకల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేష్మ, గంగామణి, ముత్తవ్వ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేరళ లో పర్యటించిన రైతులు

టీ పోడి తయారీ ఫ్యాక్టరీని పరిశీలిస్తున్న రైతులు

పెంబి, మార్చి 20 : పెంబి మండల కేంద్రానికి చెందిన రైతులు.. కేరళ రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. రబ్బరు తోటలను, టీ పొడి తయారీ ఫ్యాక్టరీని పరిశీలించారు. వాటి సాగు వివరాలను అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రవీణ్, శంకర్, మహేందర్, మల్లేశ్, వెంకటేశ్, నరేందర్ పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

పూజలు చేస్తున్న వేద పండితులు

దిలావర్‌పూర్, మార్చి 20 : మండలంలోని గుండంపల్లిలో బుధవారం ఉదయం వేదపండితులు సంజయ్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. యజ్ఞం, ప్రాణ ప్రతిష్ఠ వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పండితులు, గ్రామస్తులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

## అడెల్లి ఆలయంలో టెండర్లు

సారంగాపూర్, మార్చి 20 : శ్రీ మహా అడెల్లి పోచమ్మ ఆలయంలో వివిధ రకాల దుకాణాలు నిర్వహించుకునేందుకు టెండర్లు నిర్వహించారు. ఒడి బియ్యం కోసం రూ.2.20 లక్షలు, చీరెల విక్రయానికి రూ.4.80 లక్షలు, ఇతర వాటికి రూ.78 వేల ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. గతేడాది రూ.6,57,000 ఆదాయం రాగా, ఈ ఏడాది రూ. 7,78,000 ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. పరిశీలకులు భూమయ్య, ఈవో రంగు రవికిషన్‌గౌడ్, సీనియర్ అసిస్టెంట్ రమణారావు పాల్గొన్నారు.

## పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నిర్మల్ టౌన్, మార్చి 20 : జిల్లాలో విద్యశాఖ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు డీఈవో కార్యాలయంలో ఫిర్యాదు చేవారు. ఎండల దృష్ట్యా ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినా జిల్లాలో కొన్ని పాఠశాలలు సాయంత్రం వరకు పాఠశాలలు నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు అలాంటి పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు శశి, లక్ష్మీకాంత్, పవన్, అక్షయ్, శశాంక్ పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

పెంబి, మార్చి 20 : గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లీబిడ్డ క్షేమంగా ఉంటారని సీడీపీవో సరిత అన్నారు. మండలంలోని నాగాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేస్తున్న పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నిర్మల, శ్యామల, అంగన్‌వాడీ టీచర్లు గుడిసె సంపూర్ణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యవర్గం

నిర్మల్ టౌన్, మార్చి 20 : నిర్మల్ జిల్లా తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం1104 జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని మయూరి ఇన్‌లో జిల్లా సమావేశం నిర్వహించగా, మంగళవారం రాత్రి రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా భైంసా డివిజన్‌కు చెందిన శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శిగా నిర్మల్‌కు చెందిన పోచయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నసీరొద్దీన్, అదనపు కార్యదర్శిగా పీ నవీన్‌రావు ఎన్నికయ్యారు. కార్యవర్గాన్ని సంఘం సభ్యులు శాలువాతో సన్మానించారు.

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

నిర్మల్ టౌన్, మార్చి 20 : ప్రభుత్వం మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఎం పార్టీ నాయకులు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతి పత్రం అందించారు. పంట చేతికి వస్తున్నందున కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూతన్‌కుమార్, తిరుపతి, సాయికిరణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌ల పరిశీలన

నాగాపూర్‌లో పోలింగ్ భూత్‌ను పరిశీలిస్తున్న ఎంపీవో

పెంబి, మార్చి 20 : మండలంలోని నాగాపూర్, మందపల్లి గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనూష, అంగన్‌వాడీ టీచర్ సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అల్లాడి సురేశ్

భైంసా, మార్చి 20 : పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ అల్లాడి సురేశ్ మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యంతో చదువుకుంటూ ముందుకు సాగాలన్నారు. అలాగే ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగమణి, ఏటీసీ కృష్ణయ్య, ఉపాధ్యాయులు జీవన్ కుమార్ లింగం, వేణు, లక్ష్మణ్ గౌడ్, హర్షద్, నరేశ్, మల్లేశ్, శ్రీనివాస్, సాగర్, మమత, సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరం

పరీక్షలు చేస్తున్న వైద్యుడు ఓం ప్రకాశ్

దస్తురాబాద్, మార్చి 20 : మండలంలోని దేవుని గూడెం గ్రామంలో ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్య కేంద్రం, బోస్లే గోపాల్ రావు పటేల్ కంటి దవాఖాన (ముధోల్) ఆధ్వర్యంలో బుధవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 60 మందికి పరీక్షలు చేసినట్లు వైద్యుడు ఓం ప్రకాశ్ తెలిపారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారికి ఉచితంగా చేస్తామన్నారు. కండ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలని, చూపు లేకుండా ఏ పనీ చేయలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్య కేంద్రం సిబ్బంది సాయన్న, సవిత, మౌనిష, బాపురావు, ముజామ్మిల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లోకి మామిడి పండ్లు

నిర్మల్ టౌన్, మార్చి 20 : మధురమైన మామిడి పండ్లు.. మార్కెట్లోకి వచ్చాయి. దీంతో ప్రజలు కొనుగోలుక ఆసక్తి చూపుతునానరు. జగిత్యాల జిల్లాకు చెందిన వ్యాపారులు పండ్లను నిర్మల్‌కు తీసుకవచ్చి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పండ్ల ధర కిలో రూ.80 నుంచి రూ.100 పలుకుతున్నది. జగిత్యాల, కొండగట్టు, మెట్‌పల్లి తదితర ప్రాంతాలకు చెందిన వ్యాపారులు నిత్యం వాహనాల్లో తీసుకొచ్చి అమ్ముకుంటున్నారు.

ఆర్డీవో కార్యాలయం వద్ద మామిడి పండ్లు విక్రయిస్తున్న వ్యాపారులు